# ఆరోగ్య కేంద్రంలో అందని ఫిజియోథెరపీ




భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : ప్రజల ఆరోగ్యం కొరకు ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వైద్య సేవలు అందించుటకు రకరకాల భవనాలు, పరికరాలను కొనుగోలు చేసి ఆరోగ్య కేంద్రాలకు పంపుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ఏర్పడిన తరువాత జిల్లాలోని మాతా శిశు సంక్షేమం కొరకు ప్రభుత్వాలు అధికారులు వైద్య వ్యవస్థను మెరుగుపరచాలని మాతా శిశు ఆసుపత్రిని నిర్మించడం జరిగింది. జిల్లా కేంద్రానికి అతి దగ్గర ఉన్న ఈ ఆసుపత్రికి అనునిత్యం వైద్యం కొరకు వచ్చే బీద, మధ్యతరగతి ప్రజలే అధికం. రోజుకు సుమారుగా 150 నుండి 200 వరకు ఓపి పేషంట్లే ఉంటారు. అత్యవసర వైద్యం కొరకు వచ్చేవారు సైతం లేకపోలేదు.

**పరిశుభ్రత లోపం:** భవనాలు ఎన్ని ఉన్నా వాటిని శుభ్రపరుచుటకు సిబ్బంది లేకపోవడం ఆశ్చర్యం. జబ్బుల బారిన పాడిన ప్రజానీకం వైద్యం కొరకు ఆసుపత్రులకు వస్తుంటారు. కానీ ఆసుపత్రిలోనే జబ్బులు చేసే విధంగా పరిసర ప్రాంతాలు ఉండడం రోగులను బెంబేలెత్తిస్తుంది. ఆసుపత్రి ఆవరణలో చెత్తా చెదారం ఉండడం వలన దోమలు, కీటకాలు తయారయ్యి రోగుల ఆరోగ్యాన్ని మరింత క్షీణింప చేస్తున్నాయి.

**ఫిజియోథెరపీ గదికి తాళం :** మాతా శిశువు ఆరోగ్య కేంద్రంలో 0-18 సంవత్సరాల పిల్లలకు ఆరోగ్యంలో లోపాల వలన తెరపిని అందించుటకు వైద్యాధికారులు రోగులకు ఉపయోగకరమైన పరికరాలను తెప్పించి ప్రత్యేకంగా ఫిజియోథెరపీ ని ప్రారంభించారు. కానీ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు నేటి వరకు ఆ గదికి తాళం మే కనిపిస్తుంది తప్ప తెరపి అందడం లేదు. తెరఫీ వైద్యం చేసే సిబ్బంది చిన్న చిన్న పిల్లలకు ఉపయోగకరమైన ఆటలు ఆడించే గది తప్ప ఫిజియోథెరపీ గది వైపు చూసిన పాపాన పోలేదు. ఇప్పటికైనా సంబంధిత వైద్యాధికారులు చొరవ తీసుకొని ఫిజియోథెరఫీ గదికి తాళం తీపించి తెరఫీ కి వచ్చే రోగుల సౌకర్యాలను చూడాలని కొంతమంది రోగుల ఆవేదనగా ఉంది.




## లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటుదాం...

### సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే...

మక్తల్ నవంబర్ 2 బాయ్స్ టుడే ప్రతినిధి బీ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు రజనీ సాయిచంద్, అల్లీపురం వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మఖ్తల్ పట్టణంలోని వట్టం రవి కన్వెన్షన్ హాల్ లో జరిగిన బీఆర్ఎస్ పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని పథకాలు అందరికీ చేరలేకపోయాయని, సమన్వయ లోపం కారణంగా అధికారంలోకి రాలేక పోయామని అన్నారు. ఇకపై పూర్తి స్థాయిలో సమీక్షించుకుని, బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేద్దామని అన్నారు. కార్యక్రమంలో చిట్టెం సుచరిత రెడ్డి, మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,నర్సింహ గౌడ్, రాజేష్ గౌడ్, రాజుల ఆశి రెడ్డి, దేవరీమల్లప్ప, కె శ్రీనివాస్ గుప్తా, పుష్పాల సర్పంచ్ దత్తు, మండలాధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడ మండల సర్పంచ్ లకు ఘనంగా వీడ్కోలు సభ

### ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

తల్లాడ మండలంలో గ్రామ సర్పంచుల పదవీకాలం జనవరి 31వ తేదీతో పూర్తయింది. ఈ సందర్భంగా తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్పంచులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. తల్లాడ మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తల్లాడ మండలంలోని సర్పంచులను, ఎంపీటీసీలను శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు ఈ ఐదేళ్లపాటు గ్రామపంచాయతీలకు చేసిన సేవలు గురించి కొనియాడారు. అనంతరం ప్రతి ఒక్కరిని పేరుపేరునా పిలిచి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ ప్రభాకర్, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తల్లాడ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం కోటారెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## గత సంవత్సరం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసింది

### నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక (వాయిస్ టుడే )ప్రతినిధి ఫిబ్రవరి 2, 10 సంవత్సరాల నుండి బి ఆర్ ఎస్ పాలనలో దుబ్బాక పట్టణ అభివృద్ధి కొంటుపట్టు పోయిందని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు శుక్రవారం 8 గంటల నుండి దుబ్బాక పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలసి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు పట్టణంలో మురికి కాలువలు సీసీ రోడ్డు డ్రైనేజ్ లు ఎవరు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోయారు వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు ఎస్ రెడ్డి మండల అధ్యక్షులు రవీందర్ పార్టీ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బట్టు రామచంద్రయ్య జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం

### - ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య




భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి ):- సామాజిక ఉద్యమ నాయకులు అలుపెరుగని పోరాట యోధుడు బట్టు రామచంద్రయ్య జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. బట్టు రామచంద్రయ్య 75వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా స్థానిక పాత వివేర హెూటల్ లో జరిగిన రాజ్యాంగ రక్షణ %--%పౌర సమాజ పాత్ర అను అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు భారత రాజ్యాంగం పట్ల గౌరవాన్ని కలిగిఉండాలన్నారు. మన ప్రాంతంలో ఉద్యమాలకు ఊపిరి పోస్తూ ఇంత వయసులో కూడా ఇంకా కూడా ప్రజా ఉద్యమాలలో కొనసాగడమంటే అందరికి సాధ్యమయ్యేది కాదని అన్నారు.

# అక్రమ సంబంధాలతో కట్టుకున్న భర్తను కడ తేచిన భార్య

# పలుచబడుతున్న బంధుత్వాలు..

కామారెడ్డి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2: (వాయిస్ టుడే ) అక్రమ సంబంధాలతో కట్టుకున్న భర్తను కడ తేచిన భార్య పలుచబడుతున్న బంధుత్వాలతో కుటుంబాలు చిన్నాభిన్నం... కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో జరిగిన ఘటన.జీవితాంతం తోడు ఉండాల్సిన భార్య కట్టుకున్న వాడికి యమపాశమైంది. ప్రియుడి మోజులో కుటుంబాలే చిన్నాభిన్నమవుతున్నాయి. వివాహేతర సంబంధాలతో బంధాలు బంధుత్యాలు దూరమవుతున్నాయి. కుటుంబ సభ్యులతో హాయిగా గడపాల్సిన సమయంలో అక్రమ సంబంధాలు హత్యలకు దారితీస్తున్నాయి. అడవి ప్రాంతంలో సంచలనం సృష్టించిన పెట్రోల్ పోసి నిప్పంటించిన గుర్తు తెలియని హత్య కేసును జవహర్ నగర్ పోలీసులు చేదించారు. జనవరి 28న కౌకూర్ అటవీ ప్రాంతంలో కాలిన మృతదేహం కనిపించిందని సత్యనారాయణ వ్యక్తి పోలీసులకు సమాచారం అందించాడు. ఈ మేరకు వెంటనే రంగంలో దిగిన పోలీసులు కేసును 10 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఎలాంటి ఆధారాలు లేకున్నా టెక్నాలజీ సాయంతో హత్య కేసును చేదించారు. జవహర్ నగర్ లోని ముత్తుస్వామి కాలనీకి చెందిన సందిరి స్వామి( 35) గా గుర్తించారు ఈ మేరకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సీతారాం హత్య కేసును, హత్య కేసు కు సంబంధించిన ప్రెస్ నోట్ వెల్లడించారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లోని ముత్తుస్వామి కాలనీలో సందిరి స్వామి భార్య కావ్య (32) ఇద్దరి పిల్లలతో



కలిసి నివసిస్తున్నారు. అదే కాలనీలో ఇంటి ముందు నివసించే ప్రణయ్ కుమార్ అలియాస్ ప్రణయ్( 26) తో కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తుందినీ విషయం భర్తకు తెలియడంతో కావ్యనునిలదీశాడు. ఎప్పటికైనా భర్త స్వామితో ప్రమాదం అని భావించిన స్వామి భార్య కావ్య భర్తను అంత మొందిచాలని ప్రియుడు ప్రణయ్ కుమార్ కు చెప్పింది. అధునుకోసం వేసి చూసిన ప్రణయ్ జనవరి 26న టూర్ కి వెళ్దాం డ్రైవర్గా వస్తే రోజు వారి కూలి ఇస్తానని స్వామిని ఒప్పించి నిజామాబాద్ తీసుకెళ్లాడు. ఈ క్రమంలో అక్కడ మరో స్నేహితుడైన పసులేటు రోహిత్ (23) కు కలుసుకొని ఓ వెంచర్లో రాత్రి వరకు ఫుల్లుగా మద్య సేవించారు. సందిరి స్వామి మద్యం సేవించి ముందు సీట్లో పడుకున్నాడు. ఇదే అదునుగా భావించిన ప్రణయ్, రోహితులు స్వామిని కత్తితో ముఖం కడుపులో పొడిచి, చనిపోయాడని నిర్ధారించుకొని కారు డిక్కిలోని వేసుకొని తిరుగు ప్రయాణం అయ్యారు. మృతదేహాన్నిఎక్కడ కాల్చుడానికి వీలు కాకపోవడంతో యాదగిరిగుట్టలో తార్పాలిన్ షీట్, పెట్రోలు, అగ్గిపెట్ట తీసుకొని జవహర్ నగర్ లోని వికలాంగుల కాలనీ కౌకూర్ అటవీ ప్రాంతానికి చేరుకున్నారు. మరో స్నేహితుడైన నగేష్ (25) సహాయం తీసుకొని పెట్రోల్ పోసి కాల్చివేసి పరారయ్యారు. ఈనెల 28న గుర్తు తెలియని కాలిన మగ మృతదేహం గా కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ప్రణయ్, పసుపులేటి రోహిత్, మబ్బు నగేష్ నిందితులను పట్టుకొని అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్కు తరలించారు. కేసును చేదించిన జవహర్ నగర్ పోలీసులను సిపి సుధీర్ బాబు అభినందించారు. పద్మజ ఐపీఎస్ డిప్యూటీ పోలీసు కమిషనర్ మల్కాజిగిరి జోన్, గిరిధర్ ఐపీఎస్ డిసిపి ఎస్ఓటి మల్కాజ్గిరి, రవీందర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కుషాయిగూడ, జవహర్ ఎస్హెచ్ ఓ సీతారాం, డిఐ శ్రీనివాస్, ఎస్ఓటీలు, మల్కాజ్గిరి జోన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, జవహర్ నగర్ పోలీసులు పాల్గొన్నారు.


## జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ -Xలో భాగంగా 21 మంది బాలకార్మికులకు విముక్తి :ఎస్పీ రోహిత్ రాజు



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి2) బాల కార్మిక వ్యవస్థని నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-%శ% లో భాగంగా 01.01.2024 నుండి 01.02.2024 వరకు జిల్లా వ్యాప్తంగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పరిశ్రమలు,వ్యాపార సముదాయాలలో దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈరోజు ఒక ప్రకటనలో వెల్లడించారు.జిల్లా మొత్తం ఐదు బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగింది.ఈ దాడులలో భాగంగా మొత్తం 21 మంది బాలకార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు. ఇందులో 07గురు బాలికలు ఉండగా 14 మంది బాలురు ఉన్నారు.ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు బాలురు మరియు నలుగురు బాలికలను గుర్తించినట్లు తెలిపారు.బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేశామన్నారు.జిల్లాలో మొత్తం 15 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ బృందం పట్టుకున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడం జరిగిందని తెలియజేసారు.అనంతరం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్100 కి కానీ 1098కి కానీ ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ విజ్ఞప్తి .ఆపరేషన్ స్మైల్ బృందంలో పనిచేసి బాల కార్మికులకు విముక్తి కలిగేలా బాధ్యతలు నిర్వర్తించిన ఆరెఎస్సై రమాదేవి,ఎస్సై శ్రీనివాస్,హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, పీసీలు మల్లికాంబ,శిరీష,రాంబాబు లను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## తప్పుడు పత్రాలతో భూమి పట్టా




IN THE HIGH COURT OF JUDICATURE OF ANDHRA PRADESH AT HYDERABAD.

W.P.No. /2008

Petitioner

AND

Respondents

AFFIDAVIT

మెహబూబ్ నగర్ జిల్లా : నవాబుపేట్ మండలం యన్మన్ గండ్ల, మరియు నవాబుపేట్, మండలం కేంద్రానికి సమీపాన గల ఎర్రకుంట దగ్గర సర్వే నెం 773 గల ఒక ఎకరం 30 గుంటలు) ప్రభుత్వ భూమిని మాడెమోని అనంతమ్మ పేరు మీద ఆమె భర్త మాడెమోని నర్సిములు, తప్పుడు పత్రాలు సృష్టించి,వారి యొక్క కులము బీసీ-ముదిరాజ్ ఉండగా కోర్టు అఫిడవిట్ లో షెడ్యూల్ కులానికి చెందిన వారముగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలతో న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించి అక్రమంగా కబ్జా చేసినారు.ధరణి పోర్టల్ లో వారి పేరుపైన అమలు చేసుకొని పాస్ బుక్కులు పొందినారు. స్థానిక గ్రామ ప్రజాప్రతినిధులు గమనించి గ్రామస్తులు దీనిపై నవాబుపేట తాసిల్దార్ ని కలిసి పూర్తిస్థాయి విచారణ జరపాలని అ భూమిని రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం చేసుకోవాలని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం చేశారు తాసిల్దార్ వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు.

## కషర్ ప్లాంట్‌ను నిలిపివేయాలి రైతులు ఆందోళన

### రాజకీయ నాయకులు హస్తంతోనే కషర్ ఏర్పాట్లు



(వాయిస్ టుడే మహబూబ్ నగర్) జిల్లా నవాబు పెట్ మండలం పరిధిలో చౌదూర్ గ్రామం లో 352 సర్వే నంబర్ గల భూమి కొనుగోలుదారుడు శివారెడ్డి అనే వ్యక్తి చుట్టుపక్కల ఉన్న పట్టాదారులను కషర్ యజమాని వ్యవసాయదారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు కషర్ యజమాన్యంపై నవాబు పేట్ మండల్ ఎమ్మార్వో మల్లికార్జున రావు విచారణ కోరగా విచారణలో గ్రామస్తులు ధర్నాకు అనుమతి కోరగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని రైతులకు చెపుతున్న తాసిల్దార్ మల్లికార్జునరావు తెలిపారు. స్థానిక గ్రామస్తులు జిల్లా మైనింగ్ అధికారిని ఆశ్రమించి రైతుల అనుమతి లేకుండా కషరూ ఏరుపాట్లకు ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారని కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని గ్రామ రైతులు హెచ్చరించారు కషర్ ప్లాంట్ యజమాని ఎనకాల రాజకీయ నాయకులు హస్తం ఉందని ఆ గ్రామ రైతులు చర్చించుకుంటున్నారు కషర్ ప్లాంటు ఆపే వరకు రైతులు మా ఆందోళన కొనసాగిస్తామని మైనింగ్ అధికారులు తప్పుడు సమాచారాలతో పర్మిషన్లు ఇవ్వడం జరిగింది స్థానిక గ్రామస్తులు తమ పంట పొలాలలో పంటలు పండక నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమానికి గ్రామ రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు



మదనాపూర్ ఎంపీడీవోని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో అజ్జకొల్లు గ్రామానికి నూతన గా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో నాగేంద్రం ని సన్మానించిన మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి సాయిబాబా,తోకల రవి ఎద్దుల లోకేష్ , సూతరం మహేష్,మహేందర్ నాయుడు దేవేందర్ రాములు, చెన్నప్ప సుతారం రవి,తదితరులు పాల్గొన్నారు